కూసుమంచి సబ్ రిజిస్ట్రార్‌గా పద్మ

ఎం.పద్మ

కూసుమంచి, ఆగస్టు 2: కూసుమంచి సబ్ రిజిస్ట్రార్‌గా ఎం.పద్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన రామనర్సింహ.. వరంగల్ ఆర్‌వోగా బదిలీ అయ్యారు. కాగా, ఖమ్మంలో పనిచేస్తున్న పద్మ కూసుమంచి సబ్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాగా, ఐదున్నరేళ్లుగా ఇక్కడ పనిచేసిన రామనర్సింహ.. ప్రజల మన్ననలు పొందారు. గతంలో ఈ కార్యాలయంలో అనేక అవకతవకలున్నా వాటిని అధికమించి బాధ్యతాయుతంగా పనిచేశారు. కార్యాలయ ఆదాయాన్ని కూడా పెంచారు. అయితే, రామనర్సింహ బదిలీపై వెళ్లడంతో ఆయనకు సిబ్బంది, వెండర్స్ బండ్ల విజయ్‌పాల్, మనోహర్, శ్రీనివాస రెడ్డి, శ్రీను తదితరులు ఆయనను పూలమాలలతో సత్కరించారు. కాగా, తాను పని చేసిన కాలంలో సహకరించించిన ప్రతి ఒక్కరికీ రామనర్సింహ కృతజ్ఞతలు తెలిపారు.

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ

అరుణ

ఖమ్మం రూరల్, ఆగస్టు 2: ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా జక్కి అరుణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన నరేందర్.. వరంగల్ జిల్లాకు బదిలీ అయిన విషయం విదితమే. కాగా, వరంగల్ జిల్లా వర్ధన్నపేట సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న జక్కి అరుణ ఖమ్మం రూరల్ స్థానానికి బదిలీపై వచ్చి శుక్రవారం తన కార్యాలయంలో విధుల్లో చేరారు.

ఏఎంసీ గ్రేడ్-2 సెక్రటరీ సృజన్‌బాబు

సృజన్‌బాబు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 2: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రేడ్-2 సెక్రటరీగా సృజన్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సృజన్‌బాబును మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీలు పీ.వీరాంజనేయులు, వజీరుద్దీన్ సత్కరించారు.

గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసశర్మ

వర్మ

ఖమ్మం రూరల్, ఆగస్టు 2: మండలంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కుర్మేటి శ్రీనివాసశర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన రంగారెడ్డి, హైదరాబాద్ ఈస్ట్ రీజియన్‌లో ఏఆర్‌సీగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన ఖమ్మం రూరల్ గురుకుల కళాశాలకు బదిలీ అయ్యారు.

డీహెచ్ఎస్‌వోగా ఎంవీ మధుసూదన్

మధుసూదన్

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 2: ఖమ్మం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి (డీహెచ్ఎస్‌వో)గా ఎంవీ మధుసూదన్ నియమితులయ్యారు. ఇంతకాలం డీహెచ్ఎస్‌గా విధులు నిర్వహించిన బీవీ రమణ నిర్మల్ జిల్లా అధికారిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి (డిప్యూటీ డైరెక్టర్)గా ఉన్న మధుసూదన్ ఖమ్మం జిల్లాకు బదిలీపై వచ్చారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

సత్తుపల్లి సీడీపీవోగా కనకదుర్గ

సత్తుపల్లి టౌన్, ఆగస్టు 2 : సత్తుపల్లి సీడీపీవోగా కనకదుర్గ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు సూపర్‌వైజర్లు రమాదేవి, భవానీ, సుజాత, రాజ్యలక్ష్మీ, మల్లీశ్వరి, గంగాజలం, ఉద్యోగులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

ప్రతీ సోమవారం ప్రజావాణి: తహసీల్దార్లు

ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్

ఖమ్మం రూరల్/ మధిర రూరల్/ పెనుబల్లి/ సత్తుపల్లి (కల్లూరు)/ వేంసూరు, ఆగస్టు 2: ఇక నుంచి ప్రతీ సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయాల్లోనే ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఖమ్మం రూరల్, మధిర, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు తహసీల్దార్లు రాంప్రసాద్, రాంబాబు, గంటా ప్రతాప్, సాంబశివుడు, ఎంఏ రాజు తెలిపారు. తమ కార్యాలయాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ నెల 5న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నంఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు వెళ్లి వ్యయ ప్రయాసలకు గురి కాకుండా మండల ప్రజలందరూ ఇక్కడి ప్రజవాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాథోని చెరువుకు జలకళ

కొద్దిరోజులుగా రాథోని చెరువుకు నీరు చేరడంతో జలకళ సంతరించుకున్నది. శుక్రవారం ఉదయం రాథోని చెరువు నిండి అడుగు పొంగి ప్రవహిస్తుంది. రైతులు ఎప్పటికప్పుడు చెరువు స్థితిగతిని పరిశీలించి ఆయా ప్రాంతాల రైతులు తప్పనిసరి సమయపాలన పాటించాలన్నారు. **-పెనుబల్లి, ఆగస్టు 2**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'పాపన్నగౌడ్‌ది వీరోచిత పోరాటం'

ఖమ్మం రూరల్, ఆగస్టు 2: బహుజనుల రాజ్యాధికారం కోసం సర్దార్ పాపన్నగౌడ్ 374 ఏళ్ల క్రితమే వీరోచిత పోరాటం చేశారని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గుర్తుచేశారు. మండలంలోని గోళ్లపాడులో శుక్రవారం జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో గీత కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కొండం కరుణాకర్, మెరుగు సత్యనారాయణ, అంజయ్య, వెంకటేశ్వరరావు, పుల్లారావు, గుండు శ్రీను, శేఖర్, కరుణాకర్, ఉపేందర్, రవి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డకు..
ముర్రుపాలు ఇవ్వడం మరవొద్దు

తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ అధికారులు

తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ఖమ్మం రూరల్/ ముదిగొండ/ బోనకల్లు/ రఘునాథపాలెం, ఆగస్టు 2: అప్పుడే పుట్టిన బిడ్డకు తప్పనిసరి ముర్రుపాలు ఇవ్వడం మరువొద్దని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లీపిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీల్లో అధికారులు మాట్లాడారు. పోత పాల వల్ల భవిష్యత్‌లో చిన్నారులకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. కృత్రిమ పాల వినియోగం పూర్తిగా తొలగించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోందని వివరించారు. కాగా, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది.. ఇంటింటికీ వెళ్లి తల్లిపాల ఆవశ్యకత గురించి ప్రజలకు, ముఖ్యంగా బాలింతలకు అవగాహన కల్పించారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలో కార్యక్రమంలో సూపర్‌వైజర్ శశి మాట్లాడారు. ఆయా కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. బోనకల్లులో రమాదేవి, కిరణ్, సరస్వతి, బాబు, శిరీష, రమాదేవి, ముదిగొండలో అధికారి అరుణాదేవి పాల్గొన్నారు. రఘునాథపాలెంలో సూపర్‌వైజర్ బి.వెంకటమ్మ మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు కవిత, నజ్మా, లక్ష్మి, పార్వతి, ఉపవాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లేజర్స్ పంపిణీ

వైరాటౌన్, ఆగస్టు 2 : సీపీఎస్ గుట్టబడి పాఠశాలలో నాలుగు, ఐదో తరగతి చదువుతున్న 60మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే బ్లేజర్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. జీవీ మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీత సహకారంతో బ్లేజర్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు, జి.గృహలక్ష్మి, పుష్ప, సునీత, యాస కృష్ణవేణి పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల అందజేత

వైరా టౌన్, ఆగస్టు 2 : వైరాలోని ఇందిరమ్మకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం బ్యాగులు, బుక్స్, మెటీరియల్ పంపిణీ చేశారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన అందజేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, రాంబాబు, నాగేశ్వరరావు, రాము, సురేష్, హెచ్ఎం ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కారేపల్లి, ఆగస్టు 2 : షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు. రుణమాఫీకి అనేక నిబంధనలను విధిస్తుండడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు.

'సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం'

వైరాటౌన్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామంటూ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వైరాలో స్వీట్లు పంచారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధానమంత్రిని మాజీ సీఎం కేసీఆర్ పలుమార్లు కలిసి నివేదికలను అందజేశారని అన్నారు. వర్గీకరణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు.

పాండురంగాపురంలో సంబురాలు

రఘునాథపాలెం, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణకు సుప్రీం తీర్పు ఇవ్వడంతో పాండురంగాపురంలో శుక్రవారం ఎస్సీలు సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు హెచ్.ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు.

'అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు'

మామిళ్లగూడెం, ఆగస్టు 2: రైతులు అడిగిన వెంటనే వ్యవసాయ సర్వీస్ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్ శుక్రవారం తెలిపారు. గత ఏడాది 8 నెలల్లో 2,483 సర్వీసులను మంజూరు చేశామని, ఈ ఏడాది ఇప్పటికే 2,999 సర్వీసులను మంజూరు చేశామని పేర్కొన్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు

సత్తుపల్లి, ఆగస్టు 2 : పట్టణంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ తెలిపారు. శుక్రవారం అన్ని వార్డుల్లో దోమల నివారణకు మున్సిపల్ సిబ్బందిచే దోమల నివారణ మందు స్ప్రే చేయించారు.

జ్వరంతో మహిళ మృతి

కొణిజర్ల, ఆగస్టు 2 : నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న దరావత్ సక్రి(65) శుక్రవారం మృతిచెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన సక్రి జ్వరంతో అనారోగ్యానికి గురికాగా చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సక్రి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందింది.

కత్తులతో దాడి కేసులో ఏడుగురి అరెస్టు

నిందితులను చూపుతున్న పోలీసులు

మామిళ్లగూడెం, ఆగస్టు 2: ఖమ్మంలో గత నెల 31న అర్ధరాత్రి ఆటోడ్రైవర్లపై కత్తులతో డాడిచేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితులను టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ బాలకృష్ణ కథనం ప్రకారం.. ఆటో అడ్డా విషయంలో ఆటోడ్రైవర్లు గుడివాడ సాయిపవన్, గుమ్మడి రమేశ్‌లను ఏడుగురు వ్యక్తులు ఖమ్మం బస్‌డిపో రోడ్డులో అడ్డగించి వారిపై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దాడికి పాల్పడ్డ రేగులచెలక గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వర్లు అలియాస్ వెంకి, కవితా మెమోరియల్ కాలేజీకి ప్రాంతానికి చెందిన బాలసాని ప్రభుదాస్, మేడేపల్లి గ్రామానికి చెందిన సోమపంగు సతీష్, గోవింద్రాల బంజరు గ్రామానికి చెందిన వంగూరి అరవింద్‌కుమార్, రమణగుట్ట శ్రీరామగిరి ప్రాంతానికి చెందిన దేవత్ సంతోష్‌కుమార్, డోన్ వాన్ దుర్గాప్రసాద్, వికలాంగుల కాలనీకి చెందిన చల్లా తరుణ్‌ను టూటౌన్ సీఐ బాలకృష్ణ, ఎస్ఐ సూరజ్ వారి సిబ్బందితో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

ప్రజావాణికి అధికారులు హాజరవ్వాలి: ఏసీ

కార్యాలయ ఆవరణను పరిశీస్తున్న అదనపు కలెక్టర్

కొణిజర్ల, ఆగస్టు 2: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు సేకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమానికి వారానికి ఒక మండలం చొప్పున కలెక్టర్ హాజరుకానున్నట్లు తెలిసింది. ఆయన వెంట తహసీల్దార్ తఫాజుల్‌హుస్సేన్, ఆర్ఐ అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

'సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు'

మొక్క నాటుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్

సత్తుపల్లి టౌన్, ఆగస్టు 2: ఈ నెలాఖరు నాటికి గుడుంబా రహిత జిల్లాగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సైజ్‌శాఖ వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం సత్తుపల్లి మండలం కిష్టారంలో 150 ఖర్జురా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో 60వేల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గంజాయిను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్సైజ్ సీఐ సీ.ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

మధిర కోర్టులో అదనపు సెషన్స్ జడ్జి తనిఖీ

జడ్జీని సన్మానిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

మధిర, ఆగస్టు 2: సత్తుపల్లి అదనపు సెషన్స్ జడ్జి ఎం.శ్రీనివాస్ మధిర కోర్టును శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయమూర్తులు, న్యాయవాదులు అంకితభావంతో పనిచేసి కక్షిదారులకు న్యాయం చేయడానికి సహకరించాలని కోరారు. అనంతరం జడ్జిని న్యాయవాదులు సత్కరించారు. మధిర కోర్టు న్యాయమూర్తి టీ.కార్తీక్‌రెడ్డి, బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు బోజడ్ల పుల్లారావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, మోహన్‌దాస్, కృష్ణారావు, జనార్దన్‌రావు, సుబ్రహ్మణ్యం, పూర్ణచంద్రరావు, రమేశ్, విజయలక్ష్మీకుమారి, వెంకట్రావు, జ్ఞానేశ్, సతీశ్, శ్రీనివాసరావు, ఏపీపీ జున్ను భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూఇరా పాఠశాలలో పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీఏ ఏపీడీ డాక్టర్ వీరబ్రహ్మం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 2: న్యూఇరా విద్యాసంస్థల చైర్మన్ ఇంజం వెంకటరమణారావు సంపాదకత్వం వహించిన 'హిస్టరీ అండ్ ఫిలాసఫీ ఆఫ్ సైన్స్' పుస్తకాన్ని డీఆర్‌డీవో హైదరాబాద్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే.వీరబ్రహ్మం ఆవిష్కరించారు. నగరంలోని న్యూఇరా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే కొత్త విషయాలపై పరిజ్ఞానం, అన్వేషణ మొదలు కావాలని అన్నారు. మన పరిసరాల్లో ఏర్పడే సమస్యలే కొత్త ఆవిష్కరణకు మూలమవుతాయని అన్నారు. చైర్మన్ ఐవీ రమణారావు మాట్లాడుతూ.. సైన్స్ చరిత్రే నిజమైన సైన్స్ అని అన్నారు. 'మానవ విజ్ఞానశాస్త్రం ఆయా కాలాల్లో ఎలా పురోగమించింది? ఎన్ని అడ్డుగోడలను దాటుకొని ముందుకొచ్చింది' అనే అంశాలు ఈ పుస్తకం ద్వారా తెలుస్తాయన్నారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ భూమేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సంద్ర పరామర్శ

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సంద్ర

సత్తుపల్లి, ఆగస్టు 2 : మండలంలోని రామగోవిందాపురం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంటకవీరయ్య శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన ముదన వెంకటేశ్వరరావు, బేతి సురేశ్, షేక్ కరీముల్లాల ఇళ్లకు వెళ్లి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు తీవ్ర సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, నరేశ్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు ఉన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయుడి ఔదార్యం

సామగ్రిని అందజేస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు

కూసుమంచి, ఆగస్టు 2: తాను విద్యాబోధన చేసిన పాఠశాలలో పదవీ విరమణ పొందిన ఓ ఉపాధ్యాయుడు ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని చేగొమ్మ పాఠశాల ఉపాధ్యాయుడు కనుల భిక్షపతి బుధవారం పదవీవిరమణ పొందారు. అయితే తాను పనిచేసిన పాఠశాలకు తన గుర్తుగా ఉండాలనే ఆలోచనలో సుమారు రూ.50 వేల విలువైన సామగ్రిని అందజేశారు. రూ.25 వేల విలవైన వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్, రూ.10 వేల విలువైన మీటింగ్ పోడియం యూనిట్ సమకూర్చారు. అలాగే పాఠశాలలోని 125 మంది విద్యార్థులకు సుమారు రూ.15 వేల విలువైన జామెట్రీ బాక్సులను అందజేశారు. హెచ్ఎం రాధాకృష్ణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రవికిరణ్, అమ్రు, యాదగిరి, శ్రీనివాసరావు, షహనాబేగం, రాజు, ఝాన్సీరాణి, సిబ్బంది అనీల్‌కుమార్, రామ్‌నారాయణ, జాన్‌పాషా పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

మామిళ్లగూడెం, ఆగస్టు 2 : నగరంలోని డాక్టర్స్ అకాడమీ, జూనియర్ కళాశాలలో ఆయాగా పనిచేస్తున్న గోటం నాగలక్ష్మి(26) విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం, అంజలిపురం గ్రామానికి చెందిన నాగలక్ష్మి, నాగయ్య దంపతులు ఉపాధి కోసం ఐదేళ్లక్రితం ఖమ్మం నగరానికి వచ్చారు. నాగలక్ష్మి ఆయాగా, భర్త నాగయ్య వంటమాస్టర్‌గా గత ఐదేళ్లుగా అకాడమీలో పనిచేస్తూ క్యాంపస్‌లోనే ఉంటున్నారు. ఈ క్రమంలో ఉదయం రూమ్స్‌కి సంబంధించిన తాళాల గుత్తిని గ్రౌండ్‌ఫ్లోర్‌లో నుంచి పై ఫ్లోర్‌లో ఉన్న మరో మహిళకు విసరడంతో అదికాస్తా పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో నాగలక్ష్మి సమీపంలో ఉన్న చిన్న రాడ్డు సాయంతో తీసే ప్రయత్నం చేయగా కరెంట్‌షాక్ తగిలింది. వెంటనే హాస్పిటల్ యాజమాన్యం ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు. భర్త నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

పోలీస్ అధికారులకు సన్మానం

పోలీసు అధికారులను సన్మానిస్తున్న సీపీ

మామిళ్లగూడెం, ఆగస్టు 2: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సీపీ సునీల్‌దత్ తన కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. పోలీస్‌శాఖకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందినవారిలో ఎస్ఐలు పి.రామకాంత్, పీవీవీ. సత్యనారాయణ, ఏఆర్ ఎస్ఐలు ఎన్.నాంచారయ్య, డి.సుబ్బారావు, బి. ప్రభాకర్, ఏఎస్ఐ సీహెచ్ నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ పి.జనార్దన్‌రావు ఉన్నారు. అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్, ఏఆర్ ఏసీపీ సుశీల్‌సింగ్, ఆర్ఐ కామరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో గోరింటాకు సంబురాలు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 2: ఖమ్మంలోని రామకృష్ణ విద్యాలయంలో శుక్రవారం విదార్థులు ఆషాఢమాసం గోరింటాకు సంబురాలు జరుపుకున్నారు. ఏటా ఆషాఢమాసంలో ఇలాంటి వేడుకలను జరుపుకుంటున్నట్లు పాఠశాల ప్రధానాచార్య సంతోషా గౌతం తెలిపారు. తీరొక్క రీతిలో గోరింటాకు వేసుకోవడం ద్వారా పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలను పరిచయం చేసినట్లు అవుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం,ఆగస్టు 2: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎన్‌పీడీసీఎల్ ఖమ్మం టౌన్-1 ఏఈఈ మౌళిక శుక్రవారం తెలిపారు. ఖమ్మం టౌన్-1 సెక్షన్ 33/11కేవీ గాంధీచౌక్, 11కేవీ శివాలయం ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

సత్తుపల్లి టౌన్, ఆగస్టు 2: పట్టణంలోని మిరాకిల్ మైండ్స్ స్కూల్‌లో శుక్రవారం స్కూల్ ప్రిన్సిపాల్ రత్నాకర్ సమక్షంలో సత్తుపల్లి అగ్నిమాపక కేంద్రం ఐసీఎస్ఎఫ్ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎఫ్ఎం రాజేంద్ర బృందంతో కలిసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎం రాజేంద్ర మాట్లాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు సత్తుపల్లి స్టేషన్ ఫోన్‌నెంబర్ 8712699282కు కానీ, 108కు కానీ ఫోన్ చేయాలని తెలిపారు.

'ఆస్తి తగాదాలతోనే అంగన్‌వాడీ టీచర్‌పై దాడి'

మధిర రూరల్, ఆగస్టు 2: మండలంలోని దెందుకూరు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ అరుణకుమారిపై జరిగిన దాడికి ఆస్తి తగాదాలే కారణమని సీఐ మధు తెలిపారు. స్థానిక మధిర రూరల్ పో